సూర్య www.suryaa.com

18 వ వసంతంలోకి ...

మంగళవారం 18 మార్చి 2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల




సూర్య దినపత్రిక www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




## నిబంధనలకు విరుద్ధంగా

# ‘నీళ్లు’



- పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- కానరాని బీఐఎస్ ప్రమాణాలు
- అధికారుల తనిఖీలు శూన్యం



2 లో

# ప్రకృతి సోయగం....!

## చూపరులకు ఆనందమయం



**తిర్యానీ. సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల కేంద్రానికి వస్తున్న ప్రజలందరికీ విజయనగరం బ్రిడ్జి ఎక్కగానే ఎడమవైపు తన ప్రకృతి సోయగంతో, పూలను వెదజల్లుతూ స్వాగతం పలుకుతున్నట్టుగా ఉన్న మోదుగు పూల చెట్టు చూపరులను కట్టుపడేసే ఎర్రటి పుష్పాలతో కనువిందు చేస్తుంది ఇటు శివునికి ప్రీతి పాత్రంగా ఉంటూ మానవళి జీవితంలో మోదుగు చెట్టు పాత్ర అమోఘమైనది.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# అధికారుల సమన్వయంతో

# చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2 లో





## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

# త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరించారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన దుర్గం మల్లయ్య తాను పుట్టుకతో దివ్యాంగుడిని అని, ప్రస్తుతం చిన్న ఇంటిలో నివసిస్తున్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా....2లో )

# ప్రజావాణిలో 82 దరఖాస్తులు

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి అధికారులను సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులనుండి 82 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందనీ,వాటిలో విద్యా, వైద్యం, మిషన్ భగీరథ నీటి సమస్యలు, ఆసరా పెన్షన్లు,ఇరిగేషన్,భూ సర్వే,గామ పంచాయతి,ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని,ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను పెండింగ్ఉంచకుండాఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ శ్యామలాదేవి,రెవెన్యు డివిజనల్ అధికారి వినోద్ కుమార్,జిల్లా అధికారులు,రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను

# త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 86 అర్జీలు వచ్చాయని తెలిపారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రస్థాయిలో ఉన్నందున, జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మందులు,సెలైన్ బాటిళ్లు, ఓఆర్ఎస్ పొట్లాలు తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు.మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలన్నారు.జిల్లాలో కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పోనికి కర్రను సమకూర్చుకోవడానికి పోనికి వనాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు డిఆర్డిఓ విజయలక్ష్మిని కలెక్టర్ అభినందించారు. (మిగితా2లో)

నిబంధనలకు విరుద్ధంగా

# 'నీళ్లు'

- పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- కానరాని బీఐఎస్ ప్రమాణాలు
- అధికారుల తనిఖీలు శూన్యం

**కొమురంభీం ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న నీటి శుద్ధి కేంద్రాలు(ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల)పై అధికారుల నిఘా కరువైంది. దీంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సరఫరా చేసిందే శుద్ధ నీరు అన్నట్లుగా ఉంటుంది. వాటర్ ప్లాంట్ల యజమాన్యాలు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించకుండా మినరల్వాటర్ పేరుతో మాయాజాలం చేస్తున్నారు. కొన్నిచోట్ల అపరిశుభ్రమైన నీరు వస్తోంది. ప్రజారోగ్యాన్ని దెబ్బతిసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడా కానరావడం లేదు. వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నా అధికారుల కంటికి కానరావడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరో నెల తర్వాత వేసవి కాలం ఉన్నందున ప్రజలకు తాగునీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో ఇప్పటి నుంచే తనిఖీలు చేపడితే ప్రజారోగ్యానికి రక్షణ కల్పించిన వారవుతారనే వాదనలు వినిపిస్తున్నాయి.

### నిబంధనలకు తిలోదకాలు...

నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్లలో ఎయిర్ కండిషనర్ తో పాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయోలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, బీఐఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్లెస్ స్టీల్తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతీ మూడు నెలలకోసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్సు ఇవ్వడం కానీ, అంతకుముందు ఉంటే కొనసాగించడం వంటివి చేస్తారు. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు కూడా ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాని అధికారులు కార్యాలయాలకు సైతం ప్యూరిఫైడ్ పేరుతో నీటిని సప్లయ్ చేస్తున్న వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా అధికారులు తాగుతున్నారే తప్ప అసలు ఈ వాటర్ ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేశారు. తమ శాఖ అనుమతులు ఇవ్వకుండానే ఏ విధంగా నీటిని సరఫరా చేస్తున్నారనే కనీస పట్టింపు లేకుండా అధికారులు తమ విధులను కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...
జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన స్టీల్ నీళ్ల సీసాలను కలెక్టర్ అధికారులకు అందించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో భాగంగా స్టీల్ నీళ్ళ సీసాల వైపు మళ్లిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఈ కలెక్టర్ సందర్భంగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

# త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...
వాంకిడి మండల కేంద్రానికి చెందిన ఎర్ర లక్ష్మీకాంత్ తనకు గిరి వికాసం పథకం క్రింద మంజూరైన బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన గైని మొగిలి తాను సాగు చేస్తున్న పోడు భూమిని సర్వే నిర్వహించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూర్ మండలం కుకుడ గ్రామానికి చెందిన మెరుగు రమేష్ తమ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనము మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఓంకార్ అభిలాష్ తన తండ్రి పేరిట దహేగాం మండలం కమర్ పల్లి శివారులో గల లావుని



పట్టా భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హన్మకొండ జిల్లాకు చెందిన మిర్ సలీం అలీ తనకు కౌటాల మండలం మొగడ్ దగడ్ గ్రామ శివారులో ఉన్న పట్టా భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన తేలుకుంట్ల పుష్ప తనకు చెందిన ఇంటి స్థలములో ఇతరులు వచ్చి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పాసిగం గ్రామానికి చెందిన డోంగ్రి శాంతాబాయి తనకు గల పట్టాభూమి ధరణి పోర్టల్ లో మిస్సింగ్ అయినందున తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన చంద్రి లక్ష్మణ్ తమ తల్లి మరణించినందున వారసత్వ ధ్రువపత్రము జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు

- జిల్లా కలెక్టర్ **కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీవన్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజన్య మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం గుత్తదార్ పల్లి గ్రామస్తులు తమ గ్రామంలోని ఇండ్లు క్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు క్రింద కోల్పోయామని, నష్టపరిహారం రావలసినవారికి ఇప్పించాలని కోరుతూ దరకాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన పూజారి బక్కమ్మ తన భర్త పేరిట ఉన్న ఇంటిని ఆయన మరణానంతరం తన పెద్ద కుమారుడు తమకు ఎలాంటి సమాచారం. లేకుండా తన పేరిట మార్చుకున్నాడని, ఇడ్లి మార్పును రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి లింగాల గ్రామస్తులు తమ గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామ యువత పెడదారి పడుతున్నారని,ఈ విషయంపై విచారించి గుడుంగా,మద్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం కన్వాల్ గ్రామానికి చెందిన భోజనపు సురేందర్ నిరు పేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ గతంలో దరఖాస్తు చేసుకున్నారని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా తాను పుట్టుకతో నిరుపేద దివ్యాంగుడిని అని, ఎస్.ఎస్.సి. పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా మున్సివల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో హైదరాబాద్ జి. హెచ్. ఎం.సి. కార్మికులకు అందిస్తున్న వేతనాలను జి.ఓ ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కాటికేషన్ కార్మికులకు అందించాలని కోరారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ వ్యవసాయ భూములలో బోరు బావి ఏర్పాటు చేయాలని,బోర్ డ్రిల్లింగ్ అయిన రైతులు సంబంధిత భూములలో మోటార్లు బిగించి ఆదుకోవాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. జన్నారం మండల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఉన్నారం మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం 30 పరకల సామాజిక ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ తాను కుటుంబ సర్వే దరఖాస్తులు చాలా ఎంట్రీ పని చేశానని, సంబంధిత మబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగలిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీచారులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించి ఉత్తమ ఫలితాలు సాధించాలి -ఏఎస్పీ చిత్తరంజన్

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏఎస్పీ చిత్తరంజన్ సూచించారు.



సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి, తపన, పట్టుదల, సమయ పాలన విజయానికి ముఖ్య సూత్రాలు అవుతాయని అన్నారు. అలాంటి పట్టుదలతోనే తాను జిల్లా ఏఎస్పీగా ఒక స్థాయికి చేరుకోగలిగానని, ప్రభుత్వ బడుల్లో చదువుకునే మీరంతా కూడా ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కష్టపడాలని సూచించారు. పరీక్షలు రాసే విధానంపై అవగాహన కల్పించారు. విద్యతోనే వ్యక్తిగతంగా నమ్మకం ఏర్పాడుతుందని, చదువుతో జ్ఞానంతో పాటు స్థాయి పెరుగుతుందని అన్నారు. భయం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. అనంతరం పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్, ఎంఈవో శివచరణ్ కుమార్, హెచ్ఎం నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ విజయ్ కుమార్

**జన్నారం, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలంలో ఈనెల 21 నుంచి ఏప్రిల్ 24 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. జన్నారంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 620 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉంటుందని ప్రతి సెంటర్ కు చీఫ్ సూపరింటెండెంట్ తో పాటు ఒక డిపార్ట్మెంటల్ అధికారి ఉంటారని మొత్తం 32 మంది ఇన్విజిలేటర్లు నియమించడం జరిగిందని తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో సూపర్ ఇంటెండెంట్గా జి.రామన్న, డిపార్ట్మెంటల్ అధికారిగా ఏ మనోహర్, రాఘవేంద్ర లిటిల్ హన్స్ పరీక్ష కేంద్రంలో చీఫ్ సుపరింటెండెంట్గా ఎస్.సుదర్శన్, డిపార్ట్మెంటల్ అధికారిగా చిన్న నరసయ్యలను నియమించడం జరిగిందని, పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు.



సూర్య
నేటి దినపత్రిక
మంగళవారం 18 మార్చి 2025



### ఫిర్యాదుదారుల సమస్యలను

# చట్టప్రకారం పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**కొమరంభీమ్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం



పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనెల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

## జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పనప్పింధీగా నిర్వహించేందుకు. అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సంవత్ మోతిలాల్,డి.సి.సి. ఎ.ధాన్యర్, మంచిర్యాల,జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంబెసిట్ పరీక్ష ఉదయం 9:30 గం.ల నుండి మధ్యాహ్నం 12.50 గం.ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుండి 11 గం.ల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9:30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్. ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-



1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28వ సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, 33 కి. ఎస్. ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాంస్రిట్ & అరబిక్), ఎస్.ఎస్.సి, ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓ.ఎస్. ఎస్సీ, మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాంస్రిట్ & అరబిక్) పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 49 మంది ముఖ్య పర్యవేక్షకులు, 40 మంది శాఖ అధికారులు, 4 సి సెంటర్ కస్టోడియన్లు, 461 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 9 వేట 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, విద్యార్థులు పరీక్షా సమయానికి కంటే ముందే పరీక్షా కేంద్రాలకు నేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి, అవసరమైన మందులు,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్నా, జవాబు పత్రాల తరలింపు సమయంలో ఒక ఎస్.ఐ.. ఒక కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండాలని, 3 ఫ్లయింగ్ స్పాట్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ. భీష్మలతో కలిసి ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ, సాధారణ, డయాలసిస్ వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని పడకలకు సరిపడా దుప్పట్లు అందుబాటులో ఉన్నాయని, అసుపత్రిలోని ప్రతి రోగికి దుప్పటి అందించడం జరుగుతుందని, రోగి మారినప్పుడు తప్పనిసరిగా దుప్పటి మార్చడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఓ.పి, సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, ఆధార్ కార్డు ఆధారిత హాజరు తీసుకోవడం జరుగుతుందని, వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.



ప్రస్తుత ఆసుపత్రి భవనం పాతది అయిందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నూతన భవన నిర్మాణం చేపట్టి పనులు పురోగతిలో ఉన్నాయని, 3 నెలల్లో పనులు పూర్తి చేసి అసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని, కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతి రోజు దాదాపు 600 మంది ప్రజలు ఓ.పి. సేవలు పొందుతున్నారని, వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రికి ఒక పేషెంట్తో ఒక సహాయకులు రావాలని, వైద్యులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా మెదలాలని తెలిపారు. అసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఆహారం, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను ఆణిముత్యాలుగా

# తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

**బెల్లంపల్లి, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులను ఆణిముత్యాలుగా, భావి పౌరులుగా తీర్చిదిద్దేది కేవలం ఉపాధ్యాయులు మాత్రమేనని సింగరేణి హై స్కూల్ కరస్పాండెంట్ రెడ్డిమల్ల తిరుపతి అన్నారు. సోమవారం రోజున గోలేటి స్కూల్ లో నిర్వహించిన ఉపాధ్యాయుడు వేణు మనోహర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై ఉపాధ్యాయులతో కలిసి



ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా సేవలు అందించిన వేణు మనోహర్ ను అభినందించారు. విద్యా బోధనతో పాటు తన పిల్లలను ఉన్నత చదువులు చదివించి గొప్ప స్థానంలో నిలబడేలా ప్రోత్సహించారని ప్రశంసిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్, ప్రధానోపాధ్యయులు రవితేజ, ఉపాధ్యాయులు ఆర్ల రెడ్డి, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

### - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధరావత్ చంద్రకళ

**మందమర్రి, మార్చ్ 17, సూర్య మేజర్ న్యూస్.**

మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని మంచిర్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధరావత్ చంద్రకళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక శ్రీ మంజునాథ గార్డెన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విశిష్ట మహిళ రామాబాయి అంబేద్కర్ పురస్కారం 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంచిర్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధరావత్ చంద్రకళ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు



ఎదురొచ్చినా వాటిని అధిగమించి ముందుకు సాగాలని ఆమె అన్నారు. మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతుందని మహిళలు ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడు మహిళా సాధికారిక సాధ్యమవుతుందని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గాజర్ల దేవేందర్ మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించాలని అప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే మరింత మందికి మహిళలకు అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి నీరటి రాజేశ్వరి మాట్లాడుతూ మహిళలు ఏటెండర్ నుండి అంతరిక్షం వరకు పురుషులతో సమానంగా ఎదుగుతున్నారన్నారు. మగువలకి ప్రోత్సాహం లభిస్తే ఏ స్థాయిలోనైనా రాణిస్తారని, అవకాశాలను అంది పుచ్చుకొని ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం ఆయా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 25 మంది మహిళలకి విశిష్ట మహిళా రమాబాయి అంబేద్కర్ పురస్కారం 2025 అవార్డులను అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి ఉప్పులేటి నరేష్ అధ్యక్షత వహించగా ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి డాక్టర్ గడప మానస, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, కోకన్వీనర్ లు కొల్లూరి రవికుమార్, ఆసంపల్లి శ్రీనివాస్, దర్శనాల నవీన్, బండ శాంకరి, ఉప్పులేటి గోపిక, చిలుక శేఖర్, అంతడపుల మధు లు పాల్గొనగా చిన్నారులు అమూల్య, బ్రింద, తపస్య, విష్ణు ప్రియ, శార్వాణి బృందం ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.

## నూతన బొగ్గు గనుల ద్వారానే
# సింగరేణి సంస్థ మనుగడ
### - వాసిరెడ్డి సీతారామయ్య

**శ్రీరాంపూర్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్కె-5 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై కృషి చేస్తామన్నారు. సింగరేణిలో కొత్త గనులు వస్తనే మనుగడ కొనసాగుతుందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను నూతన బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. సింగరేణిలో ఇంకో పది సంవత్సరాల్లో చాల గనులు మూతపడనున్నాయని,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బొగ్గు గనుల చట్టం ప్రకారం గతంలో వలే కొత్త గనులు రావడం లేదని ఆయన తెలిపారు.కొత్త గనులు కావాలంటే నూతన చట్టం ప్రకారం వేలంలో సింగరేణి సంస్థ పాల్గొని దక్కించుకోవాలని కేంద్రం చెబుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాలంటే వేలంలో పాల్గొనేందుకు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో ఏఐటియుసి ఇచ్చిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న వివిధ రకాల కార్మికుల సమస్యలను కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం యాజమాన్యం నిర్వహించే స్ట్రక్చర్, జెసిసి సమావేశాల్లో చర్చించిపరిష్కారం కోసం దశల వారీగా



కృషి చేస్తామని ఆయన తెలిపారు. గత 5 సంవత్సరాలుగా జరగని సమావేశాలను ఏఐటియుసిగెలిచిన తరువాత యాజమాన్యంతో మాట్లాడి ఏర్పాటు చేయించడం జరిగిందని, దీనిపై కూడా కొన్ని సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు.సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత నవంబర్ 28న కొత్తగూడెంలో డైరెక్టర్ స్థాయి సమావేశం, మార్చి 7న సి అండ్ ఎండి స్థాయి సమావేశం మార్చి 8న జెసిసి సమావేశాలు జరిగాయని, ఇట్టి సమావేశాల్లో కార్మికుల ముఖ్య మైన సమస్యలైన అలవెన్సులపై ఆదాయపు పన్ను చెల్లింపు,మారుపేర్లు విజిలెన్స్ బాధితులు డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని, స్వంత ఇంటి పథకం అమలు, సింగరేణిలో వివిధ కారణాల వల్ల డిస్మిస్ ఐన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించడం, కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం, మైనింగ్, టెక్నికల సూపర్ వైజర్‌లకు అండర్ గ్రౌండ్‌లో మెడికల్ అన్ ఫిట్ ఐతే సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్ కు బదులుగా సూటబుల్ జాబ్ ఇవ్వాలని, కోల్ ఇండియాకు సంబంధం లేని 11 రకాల అలవెన్సులను పెంచుటకు ఒప్పుకున్నారని,సిబిఎస్ఇ సిలబస్ బోదించేందుకు సింగరేణిలో ప్రవేశపెడుతామని ఒప్పుకున్నారని ఆయన అన్నారు.కార్మికుల చాలా సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం ఇట్టి సమావేశాల్లో అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి పడ్డ 33వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించి సంస్థను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.సంస్థలో రాజకీయ జోక్యాన్ని విడనాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కందికట్ల వీరభద్రయ్య,ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా,సహాయ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య, ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి,ఫిట్ కార్యదర్శి గుడిగంటి నర్సింగ్ రావు,గొల్లపల్లి రామచందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, మైనింగ్ స్టాఫ్ ఉపాధ్యక్షులు అడ్డు శ్రీనివాస్, నాయకులు సురేష్, నాగేశ్వరరావు, లక్కిరెడ్డి సత్తిరెడ్డి, మాడగొని మల్లేష్, రాజ్ కుమార్, భోగ మధునయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి ని కలిసిన మాల సంఘం సభ్యులు

**ఆదిలాబాద్ మార్చ్ 17,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం సభ్యులు నూతన ఎస్ పి గా బాధ్యత చేపట్టిన అఖిల్ మహాజన్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఇందులో భాగంగా మాల కులస్థుల పై జరుగుతున్న దాడులను కట్టడి చేయాలనీ, సత్వరం బాధితులకు న్యాయం చేయాలనీ సూచించడం జరిగింది. మహిళల పై జరుగుతున్న దాడులను కూడా అరికెట్టే విధంగా చర్యలు తీసుకోమని కోరడమైనది. ఇందులో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, బేర దేవన్న, మేకల మల్లన్న,ముచ్చ రఘు,





పాశం రాఘవేంద్ర, సింగరి అశోక్, మేదరి స్వామి, మలపతి సుభాష్ , కంటిక పోశెట్టి మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

### దళిత వర్గానికి శాసన సభ స్పీకర్ గా
## అవకాశం ఇవ్వడం ఘన చరిత్ర
### - దళిత వర్గ వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్ పార్టీ - శాసన సభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు
### - అజ్మీరా శ్యామ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ

**కొమరంభీం ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం శాసన సభ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీ నేత జగదీష్ రెడ్డీ చేసినా వ్యాఖ్యలు సరికాదు అని అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి శాసన సభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు మండి పడ్డారు. గత ప్రభుత్వంలో పద్ధతి ప్రణాళిక లేకుండా అడ్డగోలుగా పథకాలు సృష్టించి కేవలం బిఆర్ఎస్ నాయకులే లాభ పడ్డారని అలా తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల కుప్పగా మార్చి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా మార్చి సమాధానం చెప్పే దమ్ము ధైర్యం లేక బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి శాసన సభకి డుమ్మా కొట్టడం గతంలో చేసిన తప్పులు భయటపడే భయమే అని అన్నారు.



ఈరొజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్న అన్ని పథకాలు సకాలంలో అమలు అయ్యేలా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చాలా గొప్పది అని అన్నారు. గత తెలంగాణ పోరాట సమయంలో మరియు స్వరాష్ట్ర సాధన అయి ఎన్నికల సమయంలో దళిత వర్గానికే ముఖ్యమంత్రి ఇస్తా అని చెప్పి ఆనాడే రాష్ట్ర దళిత వర్గానికి మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీధి అని ఆవేధన వ్యక్తం చేశారు. ఆరోజు తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కృషి ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఆని అన్నారు. అదే కృతజ్ఞత భావంతో ఈరొజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చింది అని దళిత వర్గానికి శాసన సభ స్పీకర్ గా అవకాశం ఇవ్వడం ఘన చరిత్ర అని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులు తప్పులు ఎక్కడ బయటపడతాయో అని అసెంబ్లీ కి రావడం లేదు కేసీఆర్. జగదీష్ రెడ్డీ చెప్పిన అనుచిత వ్యాఖ్యలపై శాసన సభ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన మరింతా ఎక్కువ అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ముగూడ మాజీ సర్పంచ్ గడల సత్తన్న, సంఘం నాయకులు జక్కన్న, మైనారిటీ నాయకులు నిజాం, రెబ్బన మండల మాజీ జెడ్పిటిసి సోమయ్య, సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు రవి నాయక్,రాథోడ్ శంకర్ నాయక్,రాపర్తి మురళి, బిసి. సంఘం జిల్లా వైస్ ప్రసిడెంట్ బాలేష్, రమేష్, సుబ్బరావ్, అజ్మీరా తిరుపతి,విశ్వనాథ్, మోహన్, పరుశురాం,కృష్ణ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో
## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడాకారుల ప్రతిభ

**బెల్లంపల్లి, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ క్రీడా మైదానం వేదికగా మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఈ. మారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్స్ 100 మీటర్స్ 400 మీటర్స్ జావలిన్ త్రో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడాకారులు పథకాలు



సాధించారని పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్ మరియు ప్రిన్సిపల్ యం. రాజా రమేష్‌లు తెలియజేశారు. ఇందులో భాగంగా అండర్-14 బాలికల విభాగంలో నామని సహస్య జావలిన్ త్రోలో గోల్డ్ మెడల్‌ను, అండర్ 14 బాలుర విభాగంలో పి. జేస్పాల్ జావలిన్ త్రో లో సిల్వర్ మెడల్ ను, వి. సిద్దేశ్వర్ 400 మీటర్స్ లో బ్రాంజ్ మెడల్ ను, అండర్ 16 బాలికల విభాగంలో యం. సింధూజ 100 మీటర్స్ మరియు జావలిన్ త్రో లో గోల్డ్ మెడల్ ను, ఒడ్నల రుచిత 400 మీటర్స్ లో గోల్డ్ మెడల్ ను సాదించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సల్పాల సంతోష్ యాదవ్, ఒడ్నాల మల్లేష్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు అందజేత

**జన్నారం, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ పంచాయతీలో గల జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలతో పాటు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష రాయడానికి తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన ప్యాడ్స్ , పెన్నులు, పెన్సిల్లను సోమవారం తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ అందజేశారు. ఈ సందర్భంగా భూమేష్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ధైర్యంగా పరీక్ష రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాలలోనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మందమర్రి, మార్చ్ 17, సూర్య మేజర్ న్యూస్.**

గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అందుగుల పేట జాతీయ రహదారి 363 ఫ్లైఓవర్ ముగింపు ప్రదేశం పక్కనగల కాలి ప్లాట్ నందు నీలిరంగు చొక్కా, జీన్స్ ప్యాంట్ ధరించి, అందాజ 45 నుండి 50 సంవత్సరాల వయసు గల ఒక వ్యక్తి మృతిచెంది ఉన్నాడని స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని ప్యాంటు జేబులను పరిశీలించగా బెల్లంపల్లి నుండి మంచిర్యాల వైపుకు వెళ్తున్న పల్లె వెలుగు బస్సులో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల 32 నిమిషాలకు ప్రయాణించినట్టు టికెట్ లభించిందని, ఇట్టి సంఘటనపై మందమర్రి మున్సిపాలిటీ వార్డ్ అధికారి సుంకిశాల రాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని మంచిర్యాలలోని మార్చురీకి తరలించామని, ఇతని ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే మందమర్రి పోలీస్ ఠాణా చరవాని నంబరు 8712656570 కు సంప్రదించాలని ఎస్సై రాజశేఖర్ కోరారు.

## ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణి.

**నిర్మల్ మార్చి 17, సూర్య మేజర్ న్యూస్.**

వేసవికాలం మరీ ఎండలు మండుచున్నాయి.ఎండా వాన అనకుండా రాత్రి పగలు అనకుండా నిరంతరం 24 గం.లు ప్రయాణికులే మా దేవుళ్ళు అని పనిచేసే డ్రైవర్,కండక్టర్లు,మెకానిక్‌ల కొరకు సోమవారం నిర్మల్ బస్ డిపోలో డ్యూటీకి వెళ్లుచున్న డ్రైవర్ కండక్టర్‌లకు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. వడ దెబ్బ, ఎండ వడ గాలిని తట్టుకోవడానికి ఈ రోజు నుండి వేసవి కాలం ముగిసే వరకు బస్ డిపోలో మజ్జిగ పంపిణి ఉంటుందని డ్యూటీకి వెళ్లేటప్పుడు తప్పక మజ్జిగ తాగి వెళ్లాలని డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి సూచించారు.కార్యక్రమములో సహాయ మేనేజర్లు ఐ. రాజశేఖర్,నవీన్ కుమార్,డ్రైవర్లు,కండక్టర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగుల విధుల నిర్వహణలో ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ మార్చి 17, సూర్య మేజర్ న్యూస్.**



ప్రభుత్వ ఉద్యోగుల విధుల నిర్వహణలో ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తానూరు మండలం బోరిగామా గ్రామంలో రెవెన్యూ ఉద్యోగిపై దాడి ఘటన తమ దృష్టికి వచ్చిందని, ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసు అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

## కన్నెపల్లిలో
## 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

**భీమిని (కన్నెపల్లి) మార్చి17,సూర్య మేజర్ న్యూస్**

కన్నెపల్లి మండల కేంద్రం లోని పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సోమవారం జరిగింది, విద్యార్థుల జరుగబోయే 10 వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు, విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పరీక్షల్లో అధిక మార్కులు సాధించేందుకు విద్యార్థులకు ఉపాధ్యాయులు పలు



సూచనలు చేసారు.

## యాభై శాతం సబ్సిడీ పై రైతు పరికరాలు

**జైనూర్ మార్చ్ 18 సూర్య మేజర్ న్యూస్**

యాభై శాతం సబ్సిడీ పై రైతులకు వ్యవసాయ పరికరాలు ప్రభుత్వం ద్వారా అందిస్తాం అని సిర్పూర్-యు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటి అన్నారు.సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్రికరణ పథకము 2024-25 క్రింద ఆశక్తి కలిగిన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. యాభై శాతం సబ్సిడీపై స్ప్రే పరికరాలు ట్రాక్టర్ పరికరాలు విత్తే పరికరాలు రైతులకు అందించుటకు వ్యవసాయ యంత్రికరణ పథకంలో ప్రభుత్వం మంజూరు చేయుటకు సిద్ధంగా ఉన్నది. అన్నారుఇట్టి అవకాశాన్ని



సిర్పూర్-యు డివిజన్‌లోని సిర్పూర్-యు, జైనూర్, కేరమేరి, లింగాపూర్ మండలాలకు చెందిన రైతులు మీ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు , మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి దరఖాస్తులను సమర్పించాలని కోరారు.ఈ సమావేశంలో ఏఓలు సంజయ్ కుమార్, గుర్రం ఆనంద్ కుమార్, ఏఇఓ లు రాము, ఖలీల్, రాజేందర్, వెంకటేష్, అఖిల్ హుసేన్, శ్రీనివాస్, మదుకర్, వినోద, ప్రీతి తదితరులు ఉన్నారు.

## పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## విద్యార్థులకు ప్లేట్ల పంపిణి

**జన్నారం, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ పంచాయతీ గాంధీనగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ 32 మంది విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుముందు రోజుల్లో సైతం అనేక సేవా



కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రశాంత్, దుర్గం తిరుపతి, దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయులున్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ (జైనథ్),సూర్య మేజర్ న్యూస్**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాంను జైనథ్ మండలం పిప్పర్ వాడ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించినారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 స్కూల్స్ ను ఎంపిక చేయడం జరిగిందని, దేవాపూర్ 2 ఉర్దూ, తెలుగు మీడియం ప్రైమరి స్కూల్, తాటిగూడ, కోడద్, బాలాపూర్, రణదీవ్ నగర్ , పిప్పర్ వాడ, అదలలో ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. ప్రైమరీ స్కూల్ హై స్కూల్ లలో కంప్యూటర్ సిస్టమ్స్ ల్యాబ్ తప్పని సరిగా ఉండాలని, మైక్ హెడ్సెట్ ఇవ్వడం జరిగిందని,నలుగురు ఉపాధ్యాయులు హైదరాబాద్‌లో శిక్షణా తీసుకున్న వారు ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారని, విద్యాశాఖ, ఏషియా ఫౌండేషన్ వారి కోఆర్డినేషన్‌తో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టడం జరిగిందనీ, మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఎవరైతే పిల్లలు వెనుకబడి ఉంటారో వారిని గుర్తించి వెనుకబడిన వారిని ఏ,బి,సి కేటగిరీలుగా విభజించి బి,సి కేటగిరి వారిని వారిలో పది మందిని పిల్లలను తీసుకొని వీరికి మాత్రమే ఏఐ ద్వారా బోధన చేయడం జరుగుతుందని అన్నారు.



ఈ పాఠశాలలో 16 మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందనీ అన్నారు. ప్రతిరోజు పిల్లలకి 20 నిమిషాల సెషన్ ఉంటుందని, వారానికి నాలుగు సెషన్ లలో పిల్లలకి మౌస్ , లాగిన్ ఎలా చేయడం టీచర్స్ దగ్గరుండి నేర్పించాలని, 3 నుండి 5 వ తరగతిలో నేర్చుకుంటే పదవ తరగతిలో మంచి రిజల్ట్ వస్తుందని, పెప్పర్ వాడ స్కూల్ కూడా టాప్‌లో ఉండాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిప్పరవాడలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ కార్నర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యూట్రిషన్ డే లో భాగంగా వివిధ రకాల కూరగాయలు ,పండ్లు ,పాలు ,గుడ్లలో లభించే పోషకాలు విటమిన్ లను వివరించిన తీరును ఆసక్తిగా గమనించి ప్రధానోపాధ్యాయులు శశికళను, ఉపాధ్యాయులు అనితను విద్యార్థులను అభినందించారు. వీరితో పాటు విద్యా శాఖ అధికారి ప్రణీత, తదితరులు ఉన్నారు.

## కొత్తూరు పల్లెలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి 25000 అందజేత

**జన్నారం, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కొత్తూరు పల్లెలో నిర్మించనున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య సోమవారం ఆలయ



కమిటీకి 25వేల విరాళాన్ని అందజేశారు. అదేవిధంగా విగ్రహ ప్రతిష్టాపన రోజు అన్నదానం చేస్తానని మచ్చ శంకరయ్య తెలిపారు. ఆలయ అభివృద్ధికి ముున్ముందు రోజుల్లో మరింత సహాయం చేస్తానని చెప్పారు.

## యూజీసీ సంస్కరణలు వ్యతిరేకించాలి
## పి డి ఎస్ యు నాయకులు.

**మంచిర్యాల టౌన్,మార్చి 17,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో యూజీసీ సంస్కరణలు వ్యతిరేకించాలిని పిలుపునిస్తూ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షురాలు కె. అఖిల ఆధ్వర్యంలో పిడిఎస్ యు సదస్సు గోడప్రతులను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేలా రూపొందించిన యూజీసీ నూతన సంస్కరణ లను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరే కిస్తూ ఈ నెల 20న శాతవాహన,26న పాలమూరు,27న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గతంలో రీసెర్చ్ ప్రాజెక్టులకు యూజీసీ నిధులు కేటాయించి విద్యార్థులకు తోడ్పాటు అందించారన్నారు.మోదీ సర్కార్ కొలువదీరాక ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థు లకు బడ్జెట్ కేటాయించకుండా కోత విధించిందని మండిపడ్డారు.

## కేయూ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించండి
## - 2వ, 4వ, 6వ సెమిస్టర్లకు అవకాశం.
## - ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్.

**బెల్లంపల్లి, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 28వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీక్ తెలిపారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ చదువుతున్న రెండవ, నాలుగవ, ఆరవ, సెమిస్టర్ విద్యార్థులు ఈ మేరకు నిర్ణయించిన ఫీజులు మీసేవ ద్వారా గాని, ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని ఆన్లైన్ లో ఆక్టోపాడ్ ద్వారా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు, ఏప్రిల్ లో జరగనున్న రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్షల నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయం ఈ అవకాశాన్ని కల్పించిందని వివరించారు. ఇతర వివరాలకు కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో కోఆర్డినేటర్ రఫీక్ ని ఈ ఫోన్ నెంబర్ 7013530814, 9959269975లో సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

## సిఎం రేవంత్ రెడ్డి పై కించ పరుస్తూ పోస్టులు పెడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి


**బేల,మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కించ పరుస్తూ,ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తూ,అవమాన కరమైన,అసభ్యకరమైన పోస్టు లను ఎక్స్ ట్విట్టర్ ద్వారా పెడుతున్న వారి పై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి బేల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దివ్యభారతికి సోమవారం పిర్యాదు చేశారు.మాజీ సర్పంచ్ బాపురావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్య రాజు,దర్నె విజయ్,పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## ఎస్సీ లను ఏబీసీడీ లుగా
## వర్గీకరించాలని డిమాండ్
## - తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష.

**బెల్లంపల్లి, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్సీ లను రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ లుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రోజున



ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య,కార్యదర్శి జిలకర శంకర్,టౌన్ ప్రెసిడెంట్ రామగిరి మహేష్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేయాలని, రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని,వర్గీకరణలో ఆశాస్త్రీయ వర్గీకరణ కాకుండా, శాస్త్రీయ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షలోఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ రాజేష్, నాథుడి శివ, పుల్లూరి రాము, బొడ్డు రవీందర్, బొంకూరి రామచందర్, అయిల్ల రామకృష్ణ ,పద్మక్క, రాజలింగు, అద్దూరి వెంకటస్వామి, అరుణ్, మిట్టపల్లి మల్లేష్, రామగిరి భూమయ్య, రామగిరి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**వాంకిడి, మార్చి 17 ,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం పాఠశాల వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. హెచ్ఎం నటరాజ్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని, పదితోనే విద్యను ఆపకుండా మరింత ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులు తమ గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకలో పాఠశాల భూదాత జైరాం ఉప్రే, గ్రామ పెద్ద గాదే అవినాష్, ఏఏపిసి చైర్మన్ తారాబాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



